క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రేగొండ: మండల కేంద్రంలోని రావులపల్లి, గడిపల్లి, పెద్దంపల్లి గ్రామాలకు నేడు (ఆదివారం) విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి ఉదయం 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నోట్‌బుక్స్ పంపిణీ



మొగుళ్లపల్లి: మండలంలోని గుడిపహడ్ గ్రామానికి చెందిన గంగదారి లావణ్య–రాజు దంపతుల కుమార్తె వీక్షిత జయంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం బంగ్లాపల్లి పాఠశాల విద్యార్థులకు శనివారం నోట్‌బుక్స్, వాటర్ బాటిళ్లు, పలకలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు కృష్ణ రెడ్డి, ఓరుగంటి రవీందర్, శిరీష,యూసబ్‌బీ, గ్రామస్తులు రజిత, పర్వతాలు, కరాబు రజిత, యువరాజు,రఫీ బుర్ర సమ్మయ్య, రాజిరెడ్డి, చంద్రకాంత్ పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక



టేకుమట్ల: తెలంగాణ రైతు సంఘం మండల కమి టీని మండలంలోని అంకుషాపూర్‌లో శనివారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు చింతల రజినీకాంత్ తెలిపారు. అధ్యక్షుడిగా ఎడుత రాయకొమురు, ప్రధాన కార్యదర్శిగా పోతనవేని కుమార్‌ను ఎన్నుకున్నట్లు వెల్లడించారు.

అవార్డు రావడం బడుగులకు దక్కిన గౌరవం

మొగుళ్లపల్లి : మూడు దశాబ్దాలుగా అలుపెరగకుండా సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం బడుగులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమాలు చేస్తున్న వారికి మరింత ప్రోత్సహించేందుకు, భవిష్యత్ తరా లకు ఆదర్శవంతంగా నిలిచే విధంగా ఉండడం కోసమే ఇలాంటి అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించడం ఎంతో సంతోషకరమన్నారు. మందకృష్ణ మాదిగకు ఈ పురస్కారాన్ని ప్రకటించిన ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శ



చిట్యాల: మండల కేంద్రంలోని క్రోసూరుపల్లి గ్రామానికి చెందిన మునీర్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మునీర్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల నాయకులు పాండ్రాల స్వామి, తౌటం నవీన్, పిట్ట సురేష్, ఆరేపల్లి సమ్మయ్య, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, తాటిపల్లి శ్రీనివాస్, ఏలేటి రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు

మొగుళ్లపల్లి: సామాజిక మాద్యమాల్లో తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుటామని చిట్యాల సీఐ మల్లేశ్ తెలిపారు. మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన ఓ కేసు విషయమై సామాజిక మాద్యమాల్లో ప్రచారం అవుతున్న విషయంపై సీఐ శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. రంగాపురం గ్రామానికి చెందిన బల్గూరి లింగరావు, సంపత్‌రావు రోడ్డు కబ్జాచేశారని అదే గ్రామానికి పిన్నింటి రాజేశ్వర్‌రావు ఫిర్యాదు చేయగా నవంబర్‌లో క్రిమినల్ కేసు నమోదైనట్లు తెలిపారు. ఈ కేసును దృష్టిలో ఉంచుకోని సంపత్‌రావు కుమారుడు శశిధర్ రావు స్థానిక ఎస్సైపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు ఇవ్వగా, విచారణలో ఆ ఫిర్యాదు తప్పుడు సమాచారం అని తేలిందన్నారు. ఇది కోర్టు పరిధిలో ఉన్న విషయమని సివిల్ పంచాయతీ అని తెలిపారు. కాగా ఈ విషయంలో అధికారులను బ్లాక్ మెయిల్ చేయడానికి తప్పుడు సమాచారాన్ని సామాజిక మాద్యమాల్లో ప్రచారం చేస్తున్నారని సీఐ తెలిపారు. ఇటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ ఒక ప్రకటనలో తెలిపారు.

జోరుగా బియ్యం దందా

- రేషన్ షాపుల వద్దనే దళారుల కొనుగోలు
- మామూళ్ల మత్తులో అధికారులు



వాహనంలో తరలిస్తున్న రేషన్ బియ్యం (ఫైల్)

చిట్యాల : మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతోంది. ప్రతీ నెల మొదటి వారంలోనే అన్ని గ్రామాల్లో రేషన్ షాపులలో బియ్యం పంపిణీ చేస్తారు. దీంతో దళారులు రేషన్ షాపు వద్దే మాటు వేసి అక్కడే ఉంటూ లబ్ధిదారుల నుంచి కిలోకు రూ.10 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. అంతే కాకుండా కొంత మంది రేషన్ డీలర్లు కూడా లబ్ధిదారుల నుంచి రూ.10కి కొనుగోలు చేసి దళారులకు, అలాగే మండలంలోని పలు మిల్లులకు ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని గ్రామాల్లో దళారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తిరిగి లబ్ధిదారుల ఇళ్లలోకి వెళ్లి రేషన్ బియ్యం కొనుగోలు చేసి రాత్రి వేళల్లో ఇతర రాష్ట్రాలకు, మండలంలోని మిల్లులకు తరలిస్తున్నట్లు సమాచారం. మండలంలో బియ్యం దందా కొనసాగుతున్న అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దళారులు ఆయా శాఖల అధికారులకు మామూళ్లు చెల్లిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలించకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మహాసభకు తరలిరావాలి



చిట్యాల: డప్పులు పంపిణీ చేస్తున్న సురేందర్



టేకుమట్ల: కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

- మిట్టపల్లి సురేందర్

చిట్యాల: హైదరాబాద్‌లో ఈనెల 7న నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతుల మహాసభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని సినీ గేయ రచయిత మిట్టపెల్లి సురేందర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పుల్ల కుటుంబ సభ్యులు రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సంజీవ్‌రావు, ఆల్‌ఇండియా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదిగ జాతి బిడ్డలకు డప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్క మాదిగ బిడ్డ డప్పు సంకనా వేసుకుని హైదరాబాద్‌కు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్ల కుటుంబ సభ్యులు కొమురయ్య, వర్షిత్, శైలేందర్, మల్లయ్య, సతీష్, కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు పుట్ట భిక్షపతి, ఓదేలు, దబ్బెట రమేశ్, సురేష్, గుర్రపు రాజేందర్, రాజమౌళి, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

టేకుమట్ల: లక్ష డప్పులు, వేల గొంతుకల కార్యక్రమ కరపత్రాన్ని శనివారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగి రవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేనుకుంట్ల శంకర్, ఇల్లందుల శంకర్, మంద తిరుపతి, కన్నూరి సారయ్య, అక్కల రాజయ్య, కిష్టయ్య, అక్కల భద్రయ్య, మచ్చ సరోత్తం, బోయిని శ్రీకాంత్ పాల్గొన్నారు.

రేపు వసంత పంచమి

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం అనుబంధ దేవాలయం శ్రీసరస్వతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 3న వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈఓ ఎస్.మహేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవలాగే 4న మంగళవారం రథసప్తమి సందర్భంగా శ్రీసూర్యాదేవాలయంలో 10గంటలకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఇటీవల ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన భౌతిక రసాయశాస్త్ర ప్రతిభ పోటీ పరీక్షలో నైన్‌పాక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికై నట్లు ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళరెడ్డి తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు అజయ్, శృతిక, రమ్యలను శనివారం ప్రత్యేకంగా అభించించారు. ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత, విజయశాంతి, రఘు, రమేష్, సుభాషిని, ప్రవీన్‌కుమార్, సుజాత, ప్రసాద్, ఓదేలు, సీఆర్పీ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న నాయకులు

వెంకటాపురం(కె) : మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పంపిణీ చేశారు. అంకన్నగూడెం గ్రామానికి చెందిన తాటి జయమ్మకు మంజూరైన రూ.45,000, నూగూరు కాలనీ గ్రామానికి చెందిన శ్యామల ప్రవీణ్‌కు మంజూరైన రూ.19,000 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

‘దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి’

భూపాలపల్లి అర్బన్: తనపై దాడి చేసిన తోటి బైక్ మెకానిక్‌లపై చర్య తీసుకోవాలని పట్టణానికి చెందిన కొండబత్తుల శంకర్ అధికారులను కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మెకానిక్ షాపులు మూసివేయాలని అసోసియేషన్ సభ్యులు వాట్సాప్ గ్రూపులో పెట్టారన్నారు. తాను జెండావిష్కరణ తరువాత షాపు ఓపెన్ చేశానని దీంతో కొంత మంది మెకానిక్‌లు వచ్చి గొడవకు దిగినట్లు తెలిపారు. ఈ విషయంపై 27న మాట్లాడుదామని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సభ్యులు పిలిచి తొమ్మిది మంది తనపై దాడి చేశారని తెలిపారు. అనంతరం వారే పోలీస్‌స్టేషన్‌లో తనపై ఫిర్యాదు ఇచ్చారన్నారు. తనపై దాడి విషయమై చర్య తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి కోరగా సీఐ తన దరఖాస్తు తీసుకోలేదని పోలీసులే తనను కర్రలతో కొట్టారని ఆరోపించారు. కాగా, తెల్లవారి తనకు కడుపులో నొప్పి రావడంతో హనుకొండలోని ఆస్పత్రిలో చూపించుకోగా రెండు పేగులకు వాపు వచ్చిందని ఆపరేషన్ చేయించుకున్నాని అన్నారు. అసోసియేషన్ బాధ్యులు తనను కొట్టడంతోనే తాను అస్వస్థతకు గురయ్యానని, దాడి చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలంటూ వేడుకున్నాడు. ఈ విషయమై సీఐ నరేష్‌కుమార్‌ను వివరణ కోరకు యూనియన్‌లో గొడవ జరగగా ఇరువర్గాలు పోలీస్‌స్టేషన్‌కు వచ్చినట్లు తెలిపారు. విచారణ చేస్తున్న క్రమంలో మూడు రోజుల తరువాత శంకర్ ఆస్పత్రికి వెళ్లినట్లు తెలిసింది. శంకర్ యూనియన్ నిబంధనలు వ్యతిరేకించి మిగితా మెకానిక్‌లతో గొడవపడినట్లు తెలిసింది. అతడిపై కేసు నమోదవుతుందని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



బయోసెంటర్‌ను ప్రారంభిస్తున్న శ్రీనివాస్

రేగొండ: గ్రామీణ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రజ్వల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఎఫ్‌పీసీఎల్ సహకారంతో ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘానికి బయోఇన్పూట్ సెంటర్‌ను మంజూరు చేయగా ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని రైతులకు బయోఎరువులు అందుబాటులో ఉండేలా సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ మేనేజర్ శ్రీనివాస్, రమాదేవి, తిరుపతి, పాషా, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిని నిర్మూలిద్దాం

- డీపీఎంఓ సంజీవరావు

తాడ్వాయి : కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ఐక్యంగా కృషి చేద్దామని డీపీఎంఓ సంజీవరావు పేర్కొన్నారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని మేడారం ఇంగ్లిష్ మీడియం, ఊరట్టంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికై నా చర్మంపై స్పర్శ లేని మచ్చలు ఉంటే వాటిని తాకినప్పుడు నొప్పి కలగకపోతే అది కుష్ఠు వ్యాధిగా నిర్ధారించాలి అని వివరించారు. కుష్ఠు వ్యాధి వ్యాపించకుండా ముందస్తుగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవాలని సూచించారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులపై ఎలాంటి వివక్ష చూపించరాదని, ఆత్మగౌరవాన్ని భంగం కలిగించకుండా వారితో సామరస్యంగా ప్రవర్తించాలని అన్నారు. కుష్ఠు వ్యాధి పూర్తిగా నయం చేయదగినది అని తెలిపారు. అనంతరం కుష్ఠు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తాడ్వాయి వైద్యాధికారి చిరంజీవి, ప్రధానోపాధ్యాయుడు కల్తీ శ్రీనివాసులు, హెచ్ఈఓ సమ్మయ్య, సూపర్‌వైజర్ సరస్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వాజేడు : మండల పరిధిలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన వాసం నాగలక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందింది. కాగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్వర్యంలో శనివారం రూ.10,000వేలు ఆర్థికసాయం అందజేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, సీనియర్ నాయకుడు విశ్వనాథ ప్రసాదరాజు, ఆదినారాయణ, జగన్నాథరాజు, ఖాజావలి, దాట్ల వాసు, సంజీవ, స్వామి ఆమె భర్త నీలాద్రిని పరామర్శించారు. తన వంతు సాయం అందిస్తానని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చెప్పినట్లు నీలాద్రికి పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనం ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, నాయకులు

భూపాలపల్లిరూరల్: విద్యార్థులకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయగా ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్‌రెడ్డితో కలిసి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని తెలిపారు. జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతిగౌడ్‌ను ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మె ల్యే స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని వడ్డించి, అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కొమురయ్య, పిప్పాల రాజేందర్, అప్పం కిషన్, మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు, మిల్లర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- ఎంపీఓ వీరస్వామి



పైపులైన్‌ను పరిశీలిస్తున్న అధికారులు

కాటారం: వేసవికాలంలో గ్రామాల్లో తాగనీటి సమస్య తలెత్తకుండా ముందస్తు నివారణ చర్యలు చేపడుతున్నట్లు ఎంపీఓ వీరస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ రాజశేఖర్ తెలిపారు. తాగునీటి సరఫరా స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా అధికారులు శనివారం మండలంలోని మేడిపల్లి, బయ్యారం, మద్దులపల్లితో పాటు పలు గ్రామాల్లో పర్యటించి తాగునీటి సరఫరా పథకాలను పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, చేతి పంపులు, ఇతరాత్ర తాగునీటి పథకాల పనితీరుపై ఆరా తీశారు. గ్రామాల్లోని జనాభాకు సరిపడా నీరు అందుతుందా లేదా అని అంచానా వేశారు. పైపులైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ సిబ్బందిని ఆదేశించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

‘అందుబాటులో ఉండని పీఓ’



డోర్‌కు వినతిపత్రం అంటిస్తున్న నాయకులు

కాళేశ్వరం: టీజీఎండీసీ ప్రాజెక్టు మేనేజర్ శ్రీరాములు అందుబటులో ఉండడం లేదని, కనీసం సమాచారం ఇవ్వడం లేదని ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ ఆరోపించారు. శనివారం ఎమ్మార్పీఎస్ నాయకులు కాళేశ్వరంలోని పీఓ కార్యాలయానికి వచ్చి ఆయన లేకపోవడంతో డోర్‌కు వినతిపత్రం అంటించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ.. ఇసుక అక్రమ తరలింపునకు పీఓ సహకరిస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆయనను విధుల నుంచి తొలగించాలని పేర్కొన్నారు. నాయకులు ధర్మయ్య, నాగరాజు, రవితేజ, మధు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఎంఈఓ మల్లయ్య



విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తున్న ఎంఈఓ మల్లయ్య

ఏటూరునాగారం : ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ కొయ్యడ మల్లయ్య శనివారం తెలిపారు. విద్యార్థులకు ఉదయం 8 నుంచి 9గంటల వరకు సాయంత్రం 4:15 నుంచి 5:15 నిమిషాల వరకు ప్రత్యేక తరగతులు ఉంటాయని, విరామంలో విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. దీంతో మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్‌లో ఎంఈఓ స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు, ఉపాధ్యాయులు సమ్మయ్య, ప్రవళిక, శోభ, రాములు, శశిధర్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ కొయ్యడ మల్లయ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలోని నార్త్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ ప్రొజెక్టర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు గుణాత్మక విద్యను అందించాలన్నారు. డిజిటల్ ఉపకరణాల ద్వారా బోధనను మరింత మెరుగ్గా చేయవచ్చని, విద్యార్థులు కూడా ఆయా విషయాలను చాలా ఉత్సాహంగా నేర్చుకుంటారని తెలిపారు. ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్ఎం సాంబశివరావు పాఠశాలకు ప్రొజెక్టర్‌ను బహూకరించిన న్యాయవాది మేకల గౌతం కుమార్‌ను అభినందించారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలలకు తమకు తోచినంత సాయం చేసి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పోతు రాజశేఖర్, ఉపాధ్యాయులు సారంగపాణి ఉన్నారు.

మార్కండేయ జయంతి వేడుకలు



చిట్యాల: మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



భూపాలపల్లి రూరల్: జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు



కాటారం: పూజలు చేస్తున్న నాయకులు

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామంలో పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడు సామాల రాజేందర్, మండల కేంద్రంలో పద్మశాలి వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటి ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కట్కూరి నరేందర్, ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీనివాస్, కోశాధికారి రాజేందర్, చల్లగరిగ పద్మశాలి సంఘం అధ్యక్షుడు సామాల రాజేందర్, మేరుగు సంపత్‌కుమార్, గుండా చందర్, శ్రీనివాస్, మేరుగు సమ్మయ్య, సామాల నర్సయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, మార్కెండయా, కందుల రమేష్, దశరథం, సత్యం, చంద్రమౌళి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

కాటారం: మార్కండేయ జయంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. జయంతిని పురస్కరించుకొని స్థానిక గారెపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కులస్థులు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం భక్త మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రి సూపరింటెండెంట్ నవీన్ కుమార్, డాక్టర్ ప్రధాన్, డాక్టర్ వంగరి కవిత, భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీ టు ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, కేటీకే 5 ఇంక్లైన్ వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తవుటం ప్రభాకర్ పాల్గొన్నారు.



మండలంలో కురుస్తున్న మంచు

కమ్ముకున్న మంచు దుప్పటి

టేకుమట్ల: మండలంలో తెల్లవారు జాము నుంచి ఉదయం 8గంటల వరకు సాధారణంగానే ఉన్న వాతావరణం తర్వాత పొగమంచుతో కమ్ముకుంది. ఉదయం వాకర్లు, వాహనదారులు పొగ మంచుతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. పొగ మంచుతో పంటలకు తీవ్ర ముప్పు వాటిళ్లనుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 8 నుంచి 9గంటల వరకు మంచుతో సుమారు గంట పాటు వాహనాలకు లైట్లు వేసుకుని ప్రయాణించారు.